## :: “ సుందరకాండ పఠనం ” - శ్రీ రామదాసు కీర్తన :: (18.02.2021) ::

**01.** పల్లవి : తక్కువేమి మనకు రాముండొక్కడుండు వరకు ॥ ॥ తక్కువేమి ॥

**02.** చరణం : ప్రక్కతోడుగా భగవంతుడు వర ।
చక్రధారియై చెంతనె యుండగ ॥ ॥ తక్కువేమి ॥

**03.** చరణం : మ్రుచ్చు సోమకుని మును చంపిన యా ।
మత్స్యమూర్తి మన పక్షమునుండగ ॥ ॥ తక్కువేమి ॥

**04.** చరణం : సురల కొఱకు మందరగిరి మోచిన ।
కూర్మావతారుని కృప మనకుండగ ॥ ॥ తక్కువేమి ॥

**05.** చరణం : భూమి స్వర్గమును పొందుగ గొలిచిన ।
వామనుండు మనవాడై యుండగ ॥ ॥ తక్కువేమి ॥

**06.** చరణం : దశగ్రీవుమును దండించిన యా ।
దశరథరాముని దయ మనకుండగా ॥ ॥ తక్కువేమి ॥

**07.** చరణం : దుష్ట కంసుని ద్రుంచినట్టి శ్రీ ।
కృష్ణుడు మనపై కృపతోనుండగ ॥ ॥ తక్కువేమి ॥

**08.** చరణం : కలియుగాంతమున గలిగెడు దైవము ।
కల్కిమూర్తి మము గాచుచునుండగ ॥ ॥ తక్కువేమి ॥

**09.** చరణం : రామదాసు నిల రక్షించెదనని ।
ప్రేమతో పలికిన ప్రభువిట నుండగ ॥ ॥ తక్కువేమి ॥